విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన **తేదీ.20-01-2021.**

పదవీ విరమణ చేసిన ఇద్దరు హోంగార్డులకు ఆర్థిక సహాయం

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు

గత కొంత కాలంగా విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు కనుక, దీని వలన మరణించిన లేద పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన లేదా పదవీ విరమణ చేసిన వారి కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా విజయవాడ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో 30 సం॥ల పాటు హోంగార్డులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన వారికి ది.20.01.2021వ తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఇద్దరు హోంగార్డులకు పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు పూలమాలలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సేవలు అందించినందుకు గాను వారిని అభినందించి వారికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు నగదు చెక్‌ను అందజేశారు.

పదవీ విరమణ చేసని హోంగార్డుల వివరాలు:

క్ర.సం.	పేరు	హోదా
(1)	జి.జానేష్	హెచ్.జి-92
(2)	పి.లీలా	డబ్ల్యూ.హెచ్.జి-565

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరి ప్రశాంతి, హోంగార్డ్సు ఆర్.ఐ. మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- ×× --